:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (08.10.2020)

**01.** పల్లవి : రామయ్య తండ్రి । ఓ రామయ్య తండ్రి ।
మా నోములన్ని పండినాయి రామయ తండ్రి ।
మా సామివంటే నువ్వేలే రామయ తండ్రి ॥ ॥ రామయ్య ॥

**02.** చరణం : తాటకిని ఒక్కేటున కూల్చావంట ।
శివుని విల్లు ఒక దెబ్బకె యిరిశావంట ।

పరశురాముడంత వోడ్ని పారదరిమినావంట ।
ఆ కథలు సెప్పుకుంటె విని ఒళ్ళు మరచిపోతుంట ॥ ॥ రామయ్య ॥

**03.** చరణం : వచనం : ఆగుబాబు ... ఆగు ... ।
అయ్యా నే వత్తుండా । బాబూ నే వత్తుండా ।
నీ కాలి దుమ్ము సోకి రాయి ఆడది అయినాదంట । నాకు తెలుసులే ॥

నా నావ మీద కాలుబెడితె ఏమౌతాదో తంట ।
దయజూపి ఒక్కసారి కాళ్ళు కడగనీయమంట ।
మూడు మూర్తులా నువ్వు నారాయణ మూర్తి వంట ॥ ॥ రామయ్య ॥

**04.** చరణం : అందరినీ దరిజేర్చు మారాజువే ।
అద్దరినీ జేర్చమని అడుగుతుండావే ।

నువ్వు దాటలేక కాదులే రామయ్య తండ్రీ ।
నన్ను దయ జూడగ వచ్చావు రామయ తండ్రీ ॥ ॥ రామయ్య ॥

- - -